RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక



# తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నెక్స్ట్-జనరేషన్ ఆధారిత 'డయల్ 112' అత్యవసర సేవల వ్యవస్థ ప్రారంభం

**■ఒకే జాతీయ అత్యవసర నంబర్ '112'తో పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా రక్షణ మరియు విపత్తు నిర్వహణ సేవల అనుసంధానం.**

**■ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో వేగవంతమైన స్పందన; కాల్ ప్రాసెసింగ్ సమయం 30 శాతం తగ్గుదల.**

**■రాష్ట్ర సగటు రెస్పాన్స్ సమయం 10 నిమిషాల 30 సెకన్లు -- జాతీయ సగటు కంటే మెరుగైన ప్రతిభ.**

హైదరాబాద్, ఆగస్టు 5, జన తెలంగాణ

రాష్ట్రంలోని పౌరులకు అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన, స్మార్ట్ సమన్వయంతో కూడిన సహాయాన్ని అందించడానికి తెలంగాణ పోలీసు శాఖ 'నెక్స్ట్-జనరేషన్ డయల్ 112' వేదికను అందుబాటులోకి తెచ్చింది. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమంలో డిజిపి సి.వి. ఆనంద్, ఐపిఎస్ ఈ ఆధునిక వ్యవస్థను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ శిఖా గోయల్, ఐపిఎస్; డిజిపి (సాంకేతిక సేవలు) వి.వి. శ్రీనివాసరావు, ఐపిఎస్; హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్, ఐపిఎస్; డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, ఐపిఎస్ (రిటైర్డ్); సైబరాబాద్ సీపీ డా. ఎమ్. రమేష్, ఐపిఎస్; మల్కాజిగిరి సీపీ బి. సుమతి, ఐపిఎస్; తెలంగాణ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిజి విక్రమ్ సింగ్ మాన్, ఐపిఎస్; సిఐడి డిజి చారూ సిన్హా, ఐపిఎస్; ఐజిపి గజరావ్ భూపాల్, ఐపిఎస్; మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి; మల్టీ జోన్-× ఐజిపి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఐపిఎస్ లతో పాటు ఇతర సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

**డిజిపి గారి సందేశం ఒ వ్యవస్థ ప్రాముఖ్యత:**

ఈ సందర్భంగా డిజిపి సి.వి. ఆనంద్ మాట్లాడుతూ -- "సాంకేతిక ఆధారిత పోలీసింగ్ మరియు పౌర కేంద్రిక అత్యవసర సేవల దిశగా తెలంగాణ వేస్తున్న అడుగుల్లో ఈ నెక్స్ట్-జనరేషన్ డయల్ 112 ప్లాట్‌ఫామ్ ఒక ప్రధాన మైలురాయి. అత్యవసర సమయాల్లో బాధితులకు డయల్ 112 మొదటి రక్షణ కవచంగా పనిచేస్తుంది. అందువల్ల ప్రతి కాల్‌ను ఎంత వేగంగా, వృత్తిపరంగా నిర్వహిస్తామనే దానిపైనే పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుంది" అని పేర్కొన్నారు.

**ఆధునిక వ్యవస్థ ప్రత్యేకతలు సాంకేతికత:**

■ఏకీకృత సేవలు: పోలీసు, అగ్నిమాపక, అంబులెన్స్, మహిళా భద్రత, శిశు సంక్షేమం, విపత్తు నిర్వహణ సేవలను 112 అనే ఒకే జాతీయ నంబర్‌కు అనుసంధానించారు.

■ ఆధారిత కాల్ ఫిల్టరింగ్: అనవసరమైన, స్పామ్, సైలెంట్ మరియు చైల్డ్ కాల్స్‌ను ప్రాథమిక స్థాయిలోనే ఫిల్టర్ చేసి, అసలైన అత్యవసర కాల్స్‌కు ప్రాధాన్యత ఇస్తుంది.

■కాల్ రౌటింగ్ ఒ డిస్పాచ్: కాల్ స్వభావాన్ని బట్టి సంబంధిత రెస్పాన్స్ టీమ్‌కు సాంకేతికత ద్వారా దారి మళ్ళిస్తుంది.

■వాయిస్-టు-టెక్స్ట్: మాట్లాడే సంభాషణను ఆటోమేటిక్‌గా పాఠ్య రూపంలోకి మారుస్తుంది.

■ఖచ్చితమైన లొకేషన్ గుర్తింపు: మరియు గూగుల్ మ్యాప్స్ ద్వారా ప్రస్తుతం 94% కాలర్ల లొకేషన్‌ను ఖచ్చితంగా గుర్తిస్తున్నారు.

■డ్రోన్ సాంకేతికత: రాబోయే రోజుల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మరియు ఫ్యూచర్ సిటీ కమిషనరేట్లలో డ్రోన్లను "ఏరియల్ ఫస్ట్ రెస్పాండర్లుగా" ఉపయోగించనున్నారు.







**ప్రతిస్పందన సమయం లో సాధించిన పురోగతి:**

సాంకేతిక మార్పుల వల్ల కాల్ ప్రాసెసింగ్ సమయం గణనీయంగా తగ్గింది:

■కాల్ టేకర్ సమయం 100 సెకన్ల నుండి 69 సెకన్లకు తగ్గింది.

■డిస్పాచర్ సమయం 90 సెకన్ల నుండి 64 సెకన్లకు తగ్గింది.

■మొత్తం కాల్ సెంటర్ ప్రాసెసింగ్ సమయం 190 సెకన్ల నుండి 133 సెకన్లకు (దాదాపు 30% తగ్గుదల) తగ్గింది.

**ప్రస్తుత రెస్పాన్స్ సమయం:**

■పట్టణ ప్రాంతాల్లో: ది 6 నిమిషాలు

■గ్రామీణ ప్రాంతాల్లో: ది 15 నిమిషాలు

■రాష్ట్ర సగటు: 10 నిమిషాల 30 సెకన్లు (జాతీయ సగటు 18 నిమిషాల కంటే ఇది అత్యుత్తమమైనది).

**మౌలిక సదుపాయాలు ఒ వాహనాల అనుసంధానం:**

■ఈ సెంటర్ 24ఇ7 ప్రాతిపదికన 164 మంది శిక్షణ పొందిన సిబ్బంది, 900 ఆధారిత ఛానళ్లతో పనిచేస్తుంది.

■రోజువారీగా దాదాపు 14 లక్షల కాల్స్ ను చేరుతుండగా, 18,000 ఎమర్జెన్సీ కాల్స్‌ను సిబ్బంది స్వీకరిస్తున్నారు. రోజుకు సుమారు 7,500 సంఘటనలకు ఫీల్డ్ యూనిట్లను పంపుతున్నారు.

■రాష్ట్రంలోని 31 పోలీసు యూనిట్ల పరిధిలో ఉన్న 1,860 పెట్రోలింగ్ వాహనాలను (788 నాలుగు చక్రాల వాహనాలు, 1,072 ద్విచక్ర వాహనాలు) డిజిటల్‌గా అనుసంధానించారు. సంఘటన స్థలానికి అత్యంత సమీపంలో ఉన్న వాహనాన్ని సిస్టమ్ ఆటోమేటిక్‌గా గుర్తించి పంపుతుంది.

**సాంకేతిక పరివర్తన:**

కొంపల్లి నుండి ఇఖుశ్రీ-100 సేవలను, ప్రజలకు ఎలాంటి ఆటంకం కలగకుండా సొంత మౌలిక సదుపాయాల పరిధిలోకి విజయవంతంగా బదిలీ చేశారు.

■పాత టెక్నాలజీ స్థానంలో ఆధునిక ాఞూ ఆర్కిటెక్చర్.

■మాన్యువల్ డిస్పాచ్ స్థానంలో ాూ× ఆధారిత డిస్పాచ్.

■ స్క్రీన్‌ల స్థానంలో ఏకీకృత సింగిల్-విండో ఇంటర్‌ఫేస్.

■సిస్టమ్ ఫీచర్లు 118 నుండి 236 కు పెంపు.

ప్రజలందరూ పోలీసు, ఫైర్, అంబులెన్స్ ఇతర సేవలకు ఒకే ఎమర్జెన్సీ నంబర్ 112 ను గుర్తుంచుకోవాలని డిజిపి విజ్ఞప్తి చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మరియు ఎఫ్.ఎమ్. రేడియో ఛానళ్లు ఈ నంబర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో భాగంగా వేదిక పనిచేసే తీరు, లొకేషన్ గుర్తింపు, వాహనాల కేటాయింపు మరియు లైవ్ డాష్‌బోర్డ్‌ల పనితీరుపై ప్రత్యక్ష డెమో ప్రదర్శించారు.

**"ఒకే దేశం -- ఒకే అత్యవసర నంబర్ -- డయల్ 112"**

# పాలవరంలో తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**■సర్పంచ్ మట్టపల్లి నరేష్**

అనంతగిరి మండలంలోని పాలవరం గ్రామ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను బుధవారం గ్రామ సర్పంచ్ మట్టపల్లి నరేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు మొదటి 6 నెలలు తల్లిపాలే సర్వోత్తమ ఆహారమని, అవి రోగనిరోధక శక్తిని పెంచి బిడ్డ ఎదుగుదలకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డకు అన్ని రకాల పోషకాలను అందిస్తాయని, కృత్రిమ పాలకు బదులుగా తల్లిపాలనుప్రోత్సహించాలని తల్లులకు సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కరపత్రాలు పంపిణీ చేసి, పోషకాహార ప్రదర్శన నిర్వహించారు. తల్లిపాల వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంలో అందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ చిన్నారులకు యూనిఫాంల పంపిణీ



అనంతగిరి: మండలంలోని ఖానాపురం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఉచిత యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంటు లాజర్ మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం, పోషకాహారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకుని చిన్నారులను క్రమం తప్పకుండా కేంద్రాలకు పంపించాలని సూచించారు. ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని, యూనిఫాంల పంపిణీ వంటి కార్యక్రమాలు వారిలో పాఠశాలల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం, విద్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి, ఏఎన్ఎం పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ దేవేంద్ర, ఆశా కార్యకర్తలు స్వాతి, ముత్యాలరాణి, ఆయమ్మ గుండు రమణ,చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు

# మలక్‌పేట్‌లో ఎస్‌ఐఆర్ చైతన్య యాత్రకు నాయకత్వం వహించిన మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ -- 100 శాతం ఓటరు భాగస్వామ్యానికి పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 5: జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర మైనారిటీల సంక్షేమ ఒ ప్రభుత్వ రంగ సంస్థల శాఖ మంత్రి శ్రీ మొహమ్మద్ అజహరుద్దీన్ మలక్‌పేట్‌లో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ాా×=) చైతన్య యాత్రకు నాయకత్వం వహించి, అర్హులైన ప్రతి ఓటరు నిర్దేశిత గడువులోగా ఎస్‌ఐఆర్ (ాా×=) ప్రక్రియను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. మంత్రి ఆధ్వర్యంలో, మలక్‌పేట్ ఇన్‌చార్జ్ మొహమ్మద్ అక్బర్ సమన్వయంతో ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ ఎస్‌ఐఆర్ చైతన్య యాత్రలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వాలంటీర్లు చురుకుగా పాల్గొంటున్నారు. యాత్రలో భాగంగా మంత్రి మొహమ్మద్ అజహరుద్దీన్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకొని, ఎస్‌ఐఆర్ (ాా×=) ప్రక్రియ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు నమోదు, ధృవీకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ాా×=) ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటరు వివరాలు ఖచ్చితంగా, నవీకరించబడిన విధంగా ఉండేలా చేసే అత్యంత ముఖ్యమైన ప్రక్రియ అని తెలిపారు. ప్రతి ఓటరు బాధ్యతాయుతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.



ప్రజలు తమ కుటుంబ సభ్యులు, పొరుగువారు, స్నేహితులు మరియు సమాజంలోని ప్రతి ఒక్కరికీ లిఎస్‌ఐఆర్ (ాా×=)లిపై అవగాహన కల్పించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఒక్క అర్హత కలిగిన ఓటరు కూడా ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూసే బాధ్యత పార్టీ కార్యకర్తలు, వాలంటీర్లపై ఉందని పేర్కొంటూ, ప్రతి ఇంటికి చేరుకుని అవసరమైన సహాయం అందించాలని సూచించారు. మలక్‌పేట్‌లో ఐదు రోజుల పాటు కొనసాగనున్న ఎస్‌ఐఆర్ చైతన్య యాత్ర ప్రతి వీధి, ప్రతి కాలనీని సందర్శిస్తూ ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, లిస్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లిలో అత్యధిక ప్రజా భాగస్వామ్యాన్ని సాధించేందుకు కృషి చేయనుంది.

# ఘనంగా తల్లి పాల వారోత్సవాలు



నడిగూడెం మండలపరిధిలోని గ్రామా లాలో కాగిత రామచంద్రాపురం,వల్లాపురం చెన్నకేశవ పురం గ్రామా లలో అంగన్వాడీ కేంద్రాల్లో సంబంధించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామాల సర్పంచ్ లు గ్రామ ప్రజలు అధికారులుతదితరులు పాల్గొన్నారు.

